జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 16 సెప్టెంబర్ 2025 పేజీలు : 14






3 లో..

## ట్రిబుల్ ఆర్ బాధితుల రాస్తారోకో



## భువనగిరి పట్టణాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి పట్టణ, అభివృద్ధి పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు,ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ , నేషనల్ హైవే డీ ఈ ఏ ఈ ఇతర అధికారులు పాల్గోన్నారు.

3 లో..

### అద్భుతమైన పురోగతి
# దిశలో ఎంజి యూనివర్సిటీ

విద్యాసంస్థలు మేధో వికాసాన్ని, నైపుణ్యాలను తీర్చిదిద్దే దేవాలయాలు

పరిశోధన, నూతన ఆవిష్కరణలు, సేవా కార్యకలాపాలలో పురోగతి సాధిస్తున్న ఎం జీ యూనివర్సిటీ

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ఎంజి యూనివర్సిటీలో ఘనంగా 4వ స్నాతకో త్సవాలు

22మందికి పి హెచ్ డి పట్టాలు, 57మందికి గోల్డ్ మెడల్స్ ప్రధానం



నల్గొండ సెప్టెంబర్ 15,(ప్రజాజ్యోతి ప్రతినిధి):

2 లో..

### టీబి రహిత, మాదకద్రవ్య రహిత జిల్లాగా
# తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి


రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

నల్గొండ జిల్లాలో గవర్నర్ పర్యటన

నల్గొండ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిగతా 11లో




# మట్టి మాఫియా బరితెగింపు

రాజకీయ నాయకుల అండ దండలు ఉన్నాయని ధైర్యంతో మల్లేపల్లి నల్లకుంట చెరువులో సాగిస్తున్న మట్టి తవ్వకాలు.

8 లో..



# అద్భుతమైన పురోగతి దిశలో
# ఎంజి యూనివర్సిటీ

## విద్యాసంస్థలు మేధో వికాసాన్ని, నైపుణ్యాలను తీర్చిదిద్దే దేవాలయాలు

## పరిశోదన, నూతన ఆవిష్కరణ లు, సేవా కార్యకలాపాలలో పురోగతి సాదిస్తున్న ఎం జీ యూనివర్సిటీ

## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## ఎంజి యూనివర్సిటీలో ఘనంగా 4వ స్నాతకో త్సవాలు

## 22మందికి పి హెచ్ డి పట్టాలు, 57మందికి గోల్డ్ మెడల్స్ ప్రధానం





నల్లగొండ సెప్టెంబర్ 15,(ప్రజాజ్యోతి ప్రతినిధి): విద్యా సంస్థలంటే కేవలం ఇటుకలు, నిర్మాణాలు కాదని, దార్శనికత, విలువలు శ్రేష్ఠత కోసం నిరంతర ప్రయత్నాల ద్వారా రూపొందించబడిన జీవన వ్యవస్థలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం లో ఉన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాలుగవ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, అధ్యక్షత వహించారు. ముందుగా ఆర్ట్స్ కాలేజ్ వద్ద రాష్ట్ర గవర్నర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్లు జె శ్రీనివాస్, నారాయణ అమిత్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన నాలుగవ స్నాతకోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటారు. అనంతరం 22 మందికి పీహెచ్ డి అవార్డులను, 57 మందికి



గోల్డ్ మెడల్స్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ విద్యారంగం, పరిశోధన, ఆవిష్కరణలు మరియు సేవా కార్యకలాపాలలో అద్భుతమైన పురోగతి సాధిస్తున్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గ్రామీణ వాతావరణంలో ఉంటూ తెలంగాణ అంతటా గ్రామాల నుండి ఎక్కువ మంది విద్యార్థులను ఆకర్షిస్తున్నదని అన్నారు. చాలామంది మొదటి తరం అభ్యాసక ులు, వారు సహజమైన ప్రతిబంధకాలతో ఇక్కడికి వచ్చి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని అయి నప్పటికీ, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వారికి ఎదగడానికి ఒక పోషణ, వేదికను నిరం తరం అందిస్తున్నదన్నారు. అడ్డంకులను అధిగవి ంచి, బాధ్యతాయుతమైన, ఉత్పాదక మరియు ువిజయవంతమైన పౌరులుగా తమను తాము మార్చుకుంటున్నారని తెలిపారు. విద్యార్థుల హాజరును బలోపేతం చేయడం, హాస్టల్ మరియు క్యాంపస్ సౌకర్యాలను మెరుగుపరచడం, సమ్మిళిత అభ్యాస వాతావరణాన్ని పెంపొందిం







చడంపై మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విశ్వ విద్యాలయం చూపుతున్న దృష్టి లోతైన ప్రశంసలకు అర్హమైనదని, గ్రామీణ యువతను ఉద్ధరించడంలో మరియు సమాజంలోఅర్థవంతమైన భాగస్వామ్యం కోసం వారిని సిద్ధం చేయడంలో యూనివర్సిటీ పాత్ర నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. ఒక దశాబ్దానికి పైగా, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతి నిర్మాణానికి గణనీయంగా దోహదపడిన గ్రాడ్యుయేట్లను తయారు చేస్తున్నదని, విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయి విద్యా సంస్థగా తీర్చిదిద్దడంలో బలమైన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లను పెంపొందించడం కొనసాగించాలని మరియు వారి మద్దతును ఉపయోగించుకోవాలని అన్నారు. న్యాక్ అక్రెడిటేషన్ గుర్తింపులు యునివర్సిటీకి గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా సంస్థ పెరుగుతున్న ప్రభావాన్ని కూడా ప్రతిబింబిస్తాయని అన్నారు. దేశ పురోగతి దాని గొప్ప వనరు – దాని మానవ ప్రతిభ యొక్క స్థిరమైన ఉపయోగంపై ఆధారపడి ఉంటుందని పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణలు దీనికి కీలకమని అన్నారు. కోవిడ్-19 మహమ్మారి సవాలుతో కూడిన సమయంలో, ముఖ్యంగా వ్యాక్సిన్ అభివృద్ధి మరియు ప్రపంచ ఆరోగ్య మద్దతులో భారతదేశం సాధించిన విజయాలు మన బలాన్ని ప్రదర్శించాయని, ప్రస్తుతం భారతదేశం బహుళ రంగాలలో రాణిస్తోందని, గ్రామీణ ప్రాంతాలతో సహా విశ్వవిద్యాలయాలు యువ మనస్సులను సృజనాత్మకత మరియు ఆవిష్కరణలతో పెంపొందిస్తాయి కాబట్టి ఇటువంటి విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయి వైపు క్రమంగా ముందుకు సాగుతోందని త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అభివృద్ధి సమాజంలోని ప్రతి వర్గానికి చేరినప్పుడే ఈ పెరుగుదల అర్థవంతంగా ఉంటుందని, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వంటి విశ్వవిద్యాలయాలు సమ్మిళిత వృద్ధికి కీలకంగా మారుతుందని, గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారతదేశం ర్యాంక్ 2015లో 81వ స్థానంలో ఉండగా ఇటీవలి సంవత్సరాలలో 39వ స్థానానికి మెరుగుపడిందని గమనించడం సంతోషంగా ఉందని, ఈ పురోగతి పెరుగుతున్న ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు విద్యార్థులను కొత్త సాంకేతికతలకు, ముఖ్యంగా పరిశ్రమలు, విద్య మరియు ఉపాధిని పునర్నిర్మించడానికి సిద్ధంగా ఉన్న కృత్రిమ మేధస్సుకు సిద్ధం చేయాలని కోరారు. డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా "కలలు కనండి, కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయి మరియు ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయని న్నారు. "ప్రతి ఒక్కరు వీటిని పాటించాలని సూచిం చారు. హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ బిఎస్ మూర్తి మాట్లాడుతూ దేశంలోని ప్రతి విశ్వవిద్యాలయం పరిశోధనలను ప్రోత్సహించాలని ఇంజనీరింగ్ విభాగంలో చేయూతనివ్వాలని అన్నారు ప్రతి విద్యార్థి చదివే సబ్జెక్టులో డిగ్రీ తనకి ఇష్టమైన అంశంలో సైతం మరో డిగ్రీ సాధించాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్య విద్యార్థులను ఉత్పాదకతవైపు అభివృద్ధి చేయడమే కాకుండా దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు నీకోసం మీరు పని చేయకుండా ప్రజల కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ విశ్వవి ద్యాలయం ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి మాట్లాడారు. గవర్నర్ ఏ డి సి భవాని ప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, యూనివర్సిటీ అధ్యాపక బృందం, తదితరులు, ఈ కార్యక్రమానికి హాజరు కాగా, నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, కాన్వకేషన్ లో ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఐఏఎస్ దేవసేన, మహాత్మా గాంధీ యూనివర్సిటీ తొలి వీసి ప్రొఫెసర్ గంగాధర్, పూర్వ రిజిస్ట్రర్లు ప్రొఫెసర్ నరేందర్ రెడ్డి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ తోపాటు ఎం జి యు రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి అసిస్టెంట్ పరీక్షల నియంత్రణ అధికారి లక్ష్మీప్రభ సంధ్యా రాణి, ప్రవళిక, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ ఆకుల రవి , ఐక్యుఏసి డైరెక్టర్ డాక్టర్ మిర్యాల రమేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి మద్దిలేటి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి ధర్మానాయక్, యూనివర్సిటీ వివిధ విభాగాల బీన్స్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి ప్రొఫెసర్ రేఖ, యూనివర్సిటీ వివిధ విభాగాల అధికారులు యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్, యూనివర్సిటీ అనుబంధ కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్, కాన్వకేష న్ బంగారు పథకాల దాతలు పాల్గొన్నారు.



# భువనగిరి పట్టణాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)

భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి పట్టణ,అభివృద్ధి పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు,ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ , నేషనల్ హైవే డీ ఈ ఏ ఈ ఇతర అధికారులు పాల్గొన్నారు.జగదేవ్ పూర్ రోడ్డుపై,జరుగుతున్న ప్రమాదాలపై గత వారం, రోజుల క్రితం అధికారు లతో మాట్లాడి,ఆ రోడ్డుపై ఒక నివేదిక,ఇవ్వాలని ఎమ్మెల్యే కోరడం తో నివేదిక సమర్పించిన అధికారులు అనంతరం మీడియా సమావేశం లో మాట్లాడుతూ భువనగిరి నుంచి గజ్వేల్ వెళ్లే జాతీయ,రహదారి 70 కిలోమీటర్లు,వరకు రోడ్డు మరమ్మత్తు పనులకు 7 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. భువనగిరి పట్టణంలోని జగదేవ్ పూర్ బ్రిడ్జి మరమ్మ తులకు,76 లక్షల రూ మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు.



అదే విధంగా భువనగిరి పట్టణంలో అన్ని చౌరస్థాలను సుందరీకరణగా తీర్చి దిద్దుతామని అన్నారు.అలాగే భువనగిరి పుర ప్రముఖులు వివిధ పార్టీ నాయకులతో సమావేశమై ప్రతి ఒక్క సమస్యపై చర్చించి భువనగిరిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,పీసీసీ కార్యదర్శి ప్రమోద్ కుమార్ డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి మజహర్,పట్టణ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఆర్ బాధితుల రాస్తారోకో

సంస్థాన్ నారాయణపురం,

సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) : ట్రిబుల్ ఆర్ రోడ్డుకు తమ భూములు ఇవ్వలేమని సంస్థాన్ నారాయణపురం మండలం దేవి రెడ్డి గూడెం గ్రామవాసులు సోమవారం రాస్తారోకో చేశారు. సంస్థాన్ నారాయణపురం నుంచి మునుగోడు వెళ్లే రహదారిపై రెండు గంటలు రాస్తారోకో చేశారు. తమ తాతలు తండ్రుల నుంచి వచ్చిన వారసత్వ భూములు, కొందరు కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తూ జీవిస్తున్న భూములను ట్రిబుల్ ఆర్ రోడ్డు కోసం ప్రభుత్వం తీసుకోవడం దారుణం అన్నారు. బహిరంగ మార్కెట్లో కోట్ల రూపాయల విలువ ఉన్న భూములను ప్రభుత్వం ఇచ్చే అరకొర నష్టపరిహారంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వమిచ్చే పరిహారంతో ఎక్కడ కూడా ఎకరం భూమి కొనలేమని తెలిపారు. రైతులు రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకొని సంస్థాన్ నారాయణపురం పోలీస్ ఎస్ఐ జగన్ నాయకత్వంలో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. రైతులకు నచ్చజెప్పి రాస్తారోకోని విరమింప చేశారు. ఈ రాస్తారోకోలో రైతు సంఘం నాయకులు దొంతగోని పెద్దలు, రాములు, నాగార్జున, అంజయ్య, వెంకటేశం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కవి కర్ల శ్రీనివాస్ కు తెలుగు కీర్తి కిరీటం పురస్కారం

మఠంపల్లి సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి



ఆర్ట్స్ ఆఫ్ లెర్నింగ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో తెలుగు కీర్తి కిరీటాలు అంతర్జాతీయ పురస్కార ప్రధాన ఉత్సవ కార్యక్రమం హైదరాబాద్ శారదా మ్యూజిక్ అకాడమీలో జరిగింది.ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన కవి గాయకుడు కర్ల శ్రీనివాస్ కు జానపద గీతా ఆలాపన లో అంతర్జాతీయ పురస్కారం లభించింది.ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా సినీ నటి నిర్మాత బత్తిని కీర్తి లతా గౌడ్ మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ వేడుకకు రెండు రాష్ట్రాల నుండి అన్ని రంగాలలో ప్రత్యేకతను కనబరిచిన వారిని గుర్తించి వారందరికి అంతర్జాతీయ పురస్కారాలు అందించడం విశేషం సభాధ్యక్షులు నాదముల రామారావు ప్రధాన కార్యదర్శి అభినందన మేడం చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం జరిగింది.సమాజంలోని అన్ని రంగాలలో ఆయా సేవలందిస్తూ ఆ వ్యక్తులను గుర్తించి తెలుగు కీర్తి కిరీటాలు అంతర్జాతీయ పురస్కారం అందించిన ఆర్ట్స్ ఆఫ్ లెర్నింగ్ ఇంటర్నేషనల్ సంస్థకు అందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు రావడం పట్ల మఠంపల్లి వాసులు బంధు మిత్రులు శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి

మఠంపల్లి సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి



వికలాంగులు,వృద్ధులు మరియు చేయూత పెన్షన్ దారులకు ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 4000 నుండి 6000 మరియు వృద్ధులకు మరియు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000 ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మఠంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ కార్యాలయాలను ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,వీహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ముట్టడించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు బచ్చల కూరి ప్రసాద్,మఠంపల్లి మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో వచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వృద్ధులు వితంతువులు వికలాంగులకు పెన్షన్ పెంచి కండరాల క్షీణ సంఖ్యల వారికి 15000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేస్తామని హెచ్చరించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం

## భాస్కర్ పెద్ద కుమార్తెకు ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తాం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 15,( ప్రజాజ్యోతి ):

కాంగ్రెస్ ప్రజా పాలనలో జర్నలిస్టు ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన



సీనియర్ టివి5 రిపోర్టర్ దండ భాస్కర్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్



). సోమవారం పట్టణంలోని ఏఆర్సి ఫంక్షన్ హాల్ లో జరిగిన భాస్కర్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. భాస్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భాస్కర్ అకాల మృతితో ఇద్దరు ఆడపిల్లలు ఉన్న కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని, ఆ కుటుంబానికి పెద్దన్నగా తాను అండగా ఉంటానన్నారు. భాస్కర్ మృతి చెందిన రోజే యాభై వేల రూపాయల నగదు కుటుంబ సభ్యులకు అందజేశామని, కుటుంబానికి అండగా ఉండేందుకు పెద్ద కుమార్తెకు అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి,కొమ్ము శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, పాతూరి శరత్, బొప్పని నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో హిందీ దివస్ వేడుకలు

ఆలేరు, సెప్టెంబర్15(ప్రజా జ్యోతి):

టంగుటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కోడం రమాదేవి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ హిందీ భాష మన జాతీయ భాష అని, ఇది భారతదేశ ప్రజలను ఒకే తాటి కిందకు తీసుకువచ్చే ఏకైక భాష తెలిపారు. విద్యార్థులు హిందీని నేర్చుకోవడమే కాక దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, డ్రాయింగ్, పెయింటింగ్, వక్తృత్వం, వ్యాసరచన పోటీలు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎండి కాజాను ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, శ్రీనివాస్, కుమారస్వామి, వెంకటేష్, జయశ్రీ, లింగయ్య, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ




సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) - 2026 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు.సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఈఆర్ఓలతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు.కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) నుండి ఆదేశాలు అందిన వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.దీనిని దృష్టిలో ఉంచుకుని అన్ని జిల్లాలు తగిన ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో ఎలాంటి పొరపాట్లు,తప్పిదాలకు తావులేకుండా ఈ ప్రక్రియ జరగాలన్నారు.2002 ఓటరు జాబితాను 2025 జాబితాతో సరిపోల్చుకోవాలని, ఎస్.ఐ.ఆర్ నిర్వహణలో భాగంగా సూపర్వైజర్లు,బి.ఎల్.ఓ లకు ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. .ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, ఆర్డీవోలు వేణుమాధవ్, సూర్యనా రాయణ,శ్రీనివాసులు,ఎలక్షన్స్ డి టి వేణు పాల్గొన్నారు.

## యోగ పవర్ లిఫ్టింగ్ క్రీడలలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన శిరీష

**గుండాల సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

గుండాల మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న జి శిరీష యోగ పవర్ లిఫ్టింగ్ క్రీడల్లో రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచారు త్వరలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఉద్యోగ నిర్వహణలో ఒత్తిళ్లను అధిగమించాలంటే



వ్యాయామము ఆటలు దినచర్యలో భాగంగా ఉండాలి అనే ఉద్దేశంతో సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలలో పాల్గొనడం జరిగింది తాజా సివిల్ సర్వీస్ క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆర్టిస్ట్ యోగ విభాగంలో పది యోగాసనాలు వేసి ఎంపికయ్యారు. మరియు 80 కేజీల పవర్ లిఫ్టింగ్ విభాగంలో జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థులకు ఆదర్శప్రాయంగా ఉండేలా మరియు అన్ని రంగాలలో విద్యార్థులను తీసుకురావాలి అనే ఉద్దేశంతో ఈ క్రీడా స్థాయి పోటీలలో పాల్గొనడం జరిగింది అని తెలియజేశారు. గత రెండు సంవత్సరాలుగా జాతీయస్థాయి పోటీలలో అర్హతను పొందడం జరిగింది అని అన్నారు

## మాజీ ఎమ్మెల్యే ఉప్పుల మాల్సూర్ సేవలు మరువలేనివి.....

మోతె సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి):

మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఉప్పుల మాల్సూర్ కుటుంబాన్ని తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యేలు కలిసి కుటుంబ పరిస్థితులు, వారింటికి స్థితిగతులు, యోగక్షేమలు తెలుసుకొని అనంతరం స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ఉప్పుల మాల్సూర్ విక్రమ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చి, సూర్యాపేటలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ఉప్పుల మాల్సూర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు



కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపాటి గురువారెడ్డి, సామ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# పేదల కోసం పోరాడిన వ్యక్తి ఎల్లంకి శ్రీనివాస్

**వర్ధంతి సభలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు**

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి) : పేదల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి మాజీ ఎంపీపీ, సిపిఐ నాయకుడు ఎల్లంకి శ్రీనివాస్ అని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం అల్లం దేవి చెరువు గ్రామంలో సోమవారం ఎల్లంకి శ్రీనివాస్ పదవ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఆయన



స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదగిరిరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేదల కోసం నిరంతరం పోరాటాలు చేశాడని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, నాయకులు సురివి నరసింహ, గుండు నరసింహ, పొట్ట శంకరయ్య, మల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, బద్దుల పెంటయ్య, ఈద మల్లయ్య, గడ్డం యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే నా ధ్యేయం

భువనగిరి,సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి )భువన గిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో, 30వ వార్డు పహాడి నగర్ కు చెందిన సమీనా బేగం



కు 18,వేలు మరియు,సాబేర కు,15 వేల రూ,ఎండీ జమాలొద్ది న్ కు 25.000రూ /సి ఎం ఆర్ఆఫ్ చెక్కులు, మంజూరు అయిన సందర్భంగా,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా వాటిని అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ లయాక్ అహ్మద్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ బెండ లాల్ రాజ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసిన నిరుద్యోగులు

భువనగిరి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి),భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ని కలిసి,ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని యాదాద్రి భు వనగిరి, జిల్లానిరుద్యోగులు వినతి పత్రం అందజేయడం జరిగి



ంది.ఈ సందర్భంగా నిరుద్యోగులు మాట్లాడుతూ గత,ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం,సంవత్సరానికి 2 లక్షల,ఉద్యోగాలు ఇస్తామని న మ్మించి ఓట్లు వేసుకొని అధికారం లో కి వచ్చిన కాంగ్రెస్,ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చడం దారు ణమని అన్నారు. ప్రభుత్వం,ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి,కావస్తున్న సందర్భంగా, ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడం లేదని ప్రభుత్వం పై మండిపడ్డారు.

# జిఎస్టి రద్దుతో అన్ని వర్గాల ప్రజలకు మేలు

**జిఎస్టి రద్దు సందర్భంగా లియాఫీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం**

**యాఫీ పోరాటాల ఫలితంగానే ఇన్సూరెన్స్ పై జిఎస్టి రద్దు**

**యాఫీ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి**

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**

భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ) పోరాటాల ఫలితంగానే ఇన్సూరెన్స్ పై ప్రభుత్వం జీఎస్టీ రద్దు చేసిందని ఆ సంఘం కోదాడ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో ప్రభుత్వం ఇన్సూరెన్స్ పై జిఎస్టి రద్దు చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బ్రాంచ్ మేనేజర్ రమేష్ రెడ్డి, ఏజెంట్లతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము సంఘ పక్షాన ఎన్నో ఏళ్లుగా ఢిల్లీ నుంచి గల్లీ వరకు జిఎస్టి రద్దుకై రాజీలేని పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ జాయింట్ సెక్రెటరీ కొప్పోజు సూర్యనారాయణ, బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి వట్టికూటి మల్లేష్, కోశాధికారి సొందు మియా, మేనేజర్ రమేష్ రెడ్డి, రాము, సైదులు, కన్నయ్య, శంకర్, కంబాల శ్రీనివాస్, సైదిరెడ్డి, బొల్ల మదన్మోహన్ రావు, గురుమూర్తి, అహ్మద్ అలీ,కదారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం అక్రమ రవాణా ... కేసు నమోదు

గరిడేపల్లి,సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):

మండల కేంద్రమైన గరిడేపల్లి ఆదివారం అక్రమంగా ధాన్యం రవాణా చేస్తుండగా గరిడేపల్లి పోలీసులు పట్టుకున్నారు.లారీలో తరలిస్తున్న ధాన్యం వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు విషయం సివిల్ సప్లై అధికారులకు పోలీసులు సమాచారం అందించారు.సివిల్ సప్లై అధికారులు గరిడేపల్లి కి చేరుకుని లారీలో ఉన్న ధాన్యం బస్తాలు పరిశీలించారు.వాటిలో ప్రభుత్వ సంచులలో ధాన్యాన్ని కొల్హాపూర్ నుంచి ఆంధ్ర ప్రదేశ్ లోని మండపేటకు తరలిస్తున్నట్లుగా గుర్తించి పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.అక్రమ ధాన్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు.



# పెన్షన్ పెంచాలని ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

**అడ్డగూడూరుసెప్టెంబర్15(ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంను మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు ఆధ్వర్యంలో ముట్టడి చేశారు అనంతరం ఎమ్మార్వో శేషగిరిరావుకు వినతిపత్రం అందజేశారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు మాట్లాడుతూవికలాంగుల పెన్షన్ రూ.6వేల పెంచాలి వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు,నేత,గీత,బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రూ4వేల పెన్షన్ పెంచాలి ఇప్పటికే నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ 4వేల నుండి రూ 6వేలు పెంచుతామని,వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 2000 నుండి రూ 4000 పెంచుతామని హామీ ఇచ్చారు ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదుఇది ఘోరమైన మోసం ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ వికలాంగులు వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారులకు ఏ మాత్రం సరిపోవడం లేదు దీని వల్ల వాళ్ళు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి ప్రస్తుత పెన్షన్ వల్ల నెల రోజుల పాటు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించే పరిస్థితి కూడా లేదు అంగవైకల్యం నిస్సహాయ స్థితి నిరాదరణ వల్ల ఇప్పటికే ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కొంటున్న వికలాంగులు వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతున్నాం.కనీసం సరియైన తిండి తినడానికి కూడా సరిపోని పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేదని గుర్తు చేస్తున్నాం అని అన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రకారం చేయూత పెన్షన్లు పెంచాలని"పద్మశ్రీ"మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో చేయూత



పెన్షన్ దారుల బృందం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ను కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పెన్షన్ పెంచేలా చూడాలని వారిని కోరడం జరిగింది అయినా కూడా ప్రభుత్వం నుండి ఇప్పటికీ ఎలాంటి స్పందన లేదు పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 6000 వృద్ధులకు వితంతులతో పాటు వివిధ పెన్షన్ దారులకు 4000 పూర్తిస్థాయి వైకల్యం కలిగిన వారికి 15000 పెన్షన్ ఇస్తున్నారు కానీ తెలంగాణలో పెన్షన్ పెరగకపోవడం వల్ల పెన్షన్ దారులు మాత్రం అన్యాయానికి గురవుతున్నారు.ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వికలాంగులకు 6వేల పెన్షన్ వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు,గీత,బీడీ కార్మికులతో పాటు ఇతర చేయుత పెంచినదారులకు పెన్షన్ 4వేల పెంచాలని మరియు పూర్తి కండరాలు క్షీణిత కలిగిన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వలే నెలకు 15వేలు పింఛన్ ఇవ్వాలని వివిధ సంఘ నాయకులు కోరారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు బాలె%శీ%ల నరేష్,రవి,ఎమ్మార్పీఎస్ కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు బాలె%శీ%ల పరశురాములు వికలాంగుల మండల ప్రధాన కార్యదర్శి పనుమటి సైదులు, చిన్నపాక వెంకటయ్య, వృద్ధులు టీపిరెడ్డి సోమిరెడ్డి, లబ్ధిదారులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చాలు వాహనదారులకు తప్పని తిప్పలు



**అడ్డగూడూరు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)–**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధిలోని మానాయకుంట ఎక్స్ రోడ్ నుండి వెల్దేవి ఆజింపేటకు వెళ్లడానికి రోడ్డు పరిస్థితి ఇది గుంతలల్ల నీరు నిలిచి అడుగు వేస్తే చాలు ఎక్కడ ఏముందో అర్థం కాని పరిస్థితి వివిధ గ్రామాల రోడ్ల పరిస్థితి దీనంగా మారాయి చినుకు పడితే చాలు వాహనదారులకు తప్పని తిప్పలుగా మారుతున్నాయి నిత్యం అవసరాల కొరకు 3 మండలాలలోకి కలిపి రోడ్డు పరిస్థితి ప్రయాణికులు రైతులు వాహనదారులు గత కొన్ని రోజుల క్రితం నుండి వర్షాలకు వ్యాధులు సంభవించడంతో రోగులుగా మారి పక్క మండలం వైద్యం చేయించు కోవడానికి తిరుమలగిరి, శాలిగౌరారం,నకిరేకల్ ప్రభుత్వ ప్రైవేటు దవఖానాల కొరకు ప్రయాణం చేస్తున్న రోగులు వాహనదారులు పడరాని పాట్లు పడుతూప్రయాణం చేస్తున్నామని అన్నారు మా గ్రామాలను పట్టించుకోరాఅని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు రోడ్ల పరిస్థితి చూసి గుంతలు పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు గ్రామాలలో సర్పంచులు లేక రెండు సంవత్సరాలు గడుస్తున్న ఏ సమస్య ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక సతమతమవుతున్న పరిస్థితి నెలకొన్నదిఅధికారులు ప్రజాప్రతినిధులు దీన్ని గమనించి పూర్తి చేస్తారని ఆశిస్తున్న గ్రామస్తులు.

## ఇళ్లల్లో చోరీ.. దొంగ అరెస్ట్

**అభినందించి, వివరాలు వెల్లడించిన కోదాడ డిఎస్పి**

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**

తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తున్న దొంగను అనంతగిరి పోలీసులు చేకచక్యంగా పట్టుకున్నారు. కోదాడ రూరల్ సీఐ కార్యాలయంలో డి.ఎస్పి శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో బండ్ల భాస్కర్ మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నాడు. అంతేకాకుండా ఖాళీ సమయంలో మేస్త్రి పని కూడా చేస్తుంటాడు. 18 నెలల క్రితం తన తల్లిదండ్రులు అనారోగ్యంతో చనిపోవడం అంతకుముందు వారికి హాస్పటల్ ఖర్చు కావడం అదేవిధంగా వారి చనిపోయిన



తర్వాత దిన ఖర్చులకు మొత్తం సుమారు 8 లక్షల వరకు ఖర్చు అయింది. ఫ్లాట్ లోన్ ను హౌస్ లోన్ బకాయి ఉన్నది. దాన్ని తోడు పిల్లల చదువు కుటుంబం గడపడం తన ఆదాయం ఎంత మాత్రం సరిపోక డబ్బులు సర్దుబాటు కాక తన పనిలో భాగంగా ప్రతిరోజు ఉదయం సమయంలో గ్రామంలో పనిచేస్తున్న సందర్భంగా తాళం వేసిన ఇళ్లను చూసి ఆ ఇళ్లల్లో దొంగతనం చేసినట్లయితే ఎంతో కొంత బంగారం డబ్బులు దొరుకుతాయని భావించి తన రోజువారి పని అయిపోయిన తర్వాత ఇతర గ్రామపంచాయతీ సిబ్బంది ఎవరికీ వారు తమ ఇళ్లల్లోకి వెళ్లిపోయిన తర్వాత భాస్కర్ ఒంటరిగా తాళం వేసి ఉన్న ఇళ్లకు వెళ్లి దొంగతనం చేసేవాడు. ఇట్టి క్రమంలో 30.94 గ్రాములు బంగారం 180.06 గ్రాముల వెండి ఆభరణాలను దొంగలించాడు.

## ఆచూకీ తెలియజేసిన వారికి తగిన పారితోషికం.

**నాగారం సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి.**

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బోడ పున్నమ్మ వయసు 46 సంవత్సరాలు ఆచూకీ తెలియజేసిన వారికి తగిన పారితోషికం అందజేస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.సెప్టెంబర్ ఒకటవ తేదీన మధ్యాహ్న సమ యంలో ఇంటినుండి బయలుదేరి సూర్యాపే టకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళింది.ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాలేదు.ఎత్తు 5 ఫీట్స్ బక్కగా పలు చగా ఉంటది కుడి కన్ను రెప్ప కింది కి వలిపో యినట్లు



ఉంటుంది.ఎవరికైనా ఎక్కడైనా కనిపిస్తే తప్పకుండా 8143262997 కి సమాచారము అందించగలరని వేడుకుంటున్నాను అని అన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**భువనగిరి,సెప్టెంబర్ 15**

(ప్రజాజ్యోతి)భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో,భువనగిరి పట్టణం మరియు,మండలానికి చెందిన 110,సియంఆరెఫ్ చెక్కులు 38,75,000/– రూపాయలు లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద రోగులకు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని వచ్చిన డబ్బులతో మెరుగైన వైద్యం చేయించుకో గలుగుతున్నారని ఇది ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.భువనగిరి నియోజక వర్గానికి ప్రత్యేకంగా చొరవ తీసుకొని అన్ని రకాలుగా, విడుదల చేస్తున్న ముఖ్య మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### బత్తుల తిరుపతయ్యకు ఎంపీ రఘువీర్ నివాళి

హాలియా,సెప్టెంబర్15(ప్రజా జ్యోతి) : హాలియా పట్టణానికి చెందిన బత్తుల తిరుపతయ్య యాదవ్ ఇటీవల గుండెపోటుతో హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. సోమవారం దశదినకర్మకు స్థానిక పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబానికి అన్ని విధాల అండగా



ఉంటానాని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీను,పొదిల వెంకన్న,కోట నాగిరెడ్డి, రావుల శ్రీనివాస్,బూడిద గోవింద్ యాదవ్,తొడిందల రాజశేఖర్,జంపాల అరవింద్, వసంత కుమార్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పెంచే వరకు పోరాటం ఆగదు:బిర్రు మహేందర్ మాదిగ

**పాలేరు సెప్టెంబరు 15 (ప్రజాజ్యోతి):**



ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగులకు పెన్షన్లు పెంచుతానని ఇచ్చిన మాట నెరవేర్చాలని, పెంచే వరకు తమ పోరాటం ఆపబోమని వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ హెచ్చరించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్దారుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్, సోమవారం ఆలేరు పట్టణంలోని మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున దివ్యాంగులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి వికలాంగులకు ఆరు వేలు, చేయూత పెన్షన్ దారులకు నాలుగు వేలు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రి అయిన ఇరవై నెలలు గడిచినా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. 45 లక్షల పెన్షన్ దారులు, కొత్తగా దరఖాస్తు చేసిన 10 లక్షల మంది ప్రజలను మోసం చేశాడని, ఇలాంటి అబద్ధాల ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని అన్నారు . తమకు ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే రాజీనామా చేయాలని, హామీ నెరవేర్చే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ నెల ఇరవై తేదీన గ్రామగ్రామాన నిరసన కార్యక్రమాలు చేస్తాం. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓటు వేయరని హెచ్చరిస్తున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి విడిచి 45 లక్షల వికలాంగులు, చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలి. 10 లక్షల కొత్త దరఖాస్తుదారులకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలి. లేకపోతే 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తాం" అని బిర్రు మహేందర్ మాదిగ గారు తెలిపారు. పళ్ళు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కార్యాలయం సిబ్బందికి అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జాలపు సిద్దారెడ్డి, కందుల నర్సింగ్ రావు మాదిగ, బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ, సుంచు దేవయ్య, గ్యార నరేష్ మాదిగ, లక్ష్మమ్మ, ఆనంతుల ఎల్లా రెడ్డి, ఇతర మండల నాయకులు, వందలాది వికలాంగులు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పెన్షన్ పెంచుతావా రాజీనామా చేస్తావా



**గరిడేపల్లి,సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):**

పెన్షన్ పెంచుతామని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు పెన్షన్ సమస్య తీర్చకపోవటం బాధాకరమని పింఛన్ దారులు అన్నారు.సోమవారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్,ఎమెస్పీ,బివి హెచ్పిఎస్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి చేశారు.అనంతరం ఎమ్మార్వో బండ కవిత కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 2023 సార్వత్రిక ఎన్నికల మ్యానిఫెస్టో లో చెప్పిన విధంగా వికలాంగుల 6000 రూ. వృదులు,వితంతువులకు 4000 రూపాయలు పెన్షన్ పెంచుతాం అని చెప్పి పెన్షన్ పెంచి మాట నిలబెట్టుకోవాలని,రేవంత్ రెడ్డి పెన్షన్ పెంచుతావా రాజీనామా చేస్తావా అంటూ నిలదీశారు. వికలాంగులు,వృద్ధులు, వితంతువుల ఓట్లతో గద్దెనెక్కి వారికి మొండి చేయి చూపుతున్న తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బివీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి, ఎంజెఎఫ్ మండల అధ్యక్షుడు బరిగెల విజయ్ కుమార్ మాదిగ,ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి, ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు పోలేపల్లి రాంబాబు మాదిగ,మండల పింఛన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్స్‌ను అభివృద్ధి చేయాలి: సీజనల్ వ్యాధులను నివారించాలి

**ఆలేరు, సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ దవాఖానాలను అభివృద్ధి చేసి సీజనల్ వ్యాధులను నివారించాలని పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడీ కుమార్ అన్నారు. సోమవారంఆలేరు పట్టణంలో ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం జిల్లా



అధ్యక్షుడు మారుజొడు సిద్దేశ్వర్ అధ్యక్షతన న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ వర్షాకాలం వచ్చేసరికి సీజనల్ వ్యాధులు గ్రామాలు, దళితవాడల్లో తీవ్రంగా వ్యాపిస్తున్నాయని, ప్రజలు విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియాలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు లేవని, డాక్టర్లు, నర్సులు, సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, కనీస వైద్య సదుపాయం లేక ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అన్ని రకాల రోగాలకూ (హృదయ, బ్రెయిన్, లివర్, కిడ్నీ, లంగ్స్) చికిత్స అందేలా చూడాలని, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నస్టిక్ సెంటర్ల దోపిడీని ఆపాలని, పాము కాటు, కుక్క కాటు బాధితులకు తక్షణమే చికిత్స అందించాలనీ డిమాండ్ చేశారు.

# కాటమయ్య నగర్ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ధర్నా

## మౌలిక వసతులు వెంటనే కల్పించాలి: సిపిఎం నేతలు

**ఆలేరు, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**

ఆలేరు మున్సిపాలిటీలోని కాటమయ్య నగర్‌లో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, వీధి దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకుడు ఎం.ఏ. ఇక్బాల్, పట్టణ నాయకులు మోరిగాడి రమేష్ లు మాట్లాడుతూ కాటమయ్య నగర్‌లో దశాబ్దాలుగా ఇళ్లలో నివసిస్తున్న ప్రజలకు సీసీ రోడ్లు, మురుగు కాలువలు లేకపోవడం వల్ల వర్షాకాలంలో బయటకు రావడమే కష్టంగా మారిందని, పన్నులు వసూలు చేసే విషయంలో మున్సిపల్ అధికారులు చూపుతున్న శ్రద్ధను ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో చూపించడం లేదన్నారు. వెంటనే కాటమయ్య నగర్ నుండి ఆలేరు పెద్దవాగు వరకు మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని, కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేయాలని, కాటమయ్య నగర్ నుండి జాతీయ రహదారి దర్గా వరకు రోడ్డు వేసి, వీధి లైట్లు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై గతంలో ఎమ్మెల్యే ను కలసి విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని, ఇప్పటికైనా తమ సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కోరుతున్నాం అన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా వివరించిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కు అందజేశారు. కాలనీవాసులను ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ కాటమయ్య నగర్ వాసులు సూచించిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు ఘనగాని మల్లేశం, ఐలి చంద్రకళ, మద్దెల కుమార్, ధడక గణేష్, మోరిగాడి అనిత, మైలారం కళ్యాణి, కుడుదుల భాగ్య, కటకం పుష్ప, అంగిరేకుల భాగ్య, రచ్చ వజ్రమ్మ, బేతి పద్మ, కడవేరు ఉమా, కడవేరు లక్ష్మి, మోరిగాడి దేవి, బేతి రఘురాములు, లక్కాకుల శ్రీను, రేగోటి నరేందర్, మురిగాడి అశోక్, మొరిగాడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని వినతి

## ఉద్యమకారుల సమస్యలపై చర్చిస్తానని ఎమ్మెల్యే హామీ

## మలిదశ తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పణ

**ఆలేరు, సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక నాయకులు విజ్ఞప్తి చేస్తూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. ఆలేరు మున్సిపాలిటీలో సోమవారం మలిదశ తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య హామీలతో కూడిన వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ నేటి ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి. జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చ జరగాలని మా డిమాండ్ అని తెలిపారు. ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య గారు స్పందిస్తూ మీ సమస్యలను అసెంబ్లీలో తప్పకుండా ప్రస్తావిస్తానని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మరిగాడు వెంకటేష్, కో కన్వీనర్ ఇక్కిరి శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి, ఎలగందుల సురేష్, కుడికాల భాను, గుజ్జ అశోక్, సంఘీ నీలయ్య, బందెల సుభాష్, ఎం.ఏ. ఎజాజ్, కట్టెగుమ్ముల సాగర్ రెడ్డి, పలువురు మలిదశ తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాత

## – హాలియా – సాగర్ ప్రధాన రహదారిపై స్తంభించిన రాకపోకలు

**హాలియా, సెప్టెంబర్15(ప్రజా జ్యోతి) :**

యూరియా కోసం రైతన్నలు రోడ్డు ఎక్కుతున్న సంఘటనలు రోజుకో మండలంలో ఎక్కడో ఒకచోట చోటు చేసుకుంటూనే ఉన్నా సరిపడా యూరియా సరఫరా చేయడంలో అటు ప్రభుత్వం ఇటు అధికారులు విఫలమవుతున్నారు.తాజాగా సోమవారం మండల పరిధిలోని కొత్తపల్లి సహకార సంఘం భవనం ఎదుట రైతులు ధర్నాకు దిగారు. హాలియా నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలుపడంతో సుమారు గంటకు పైగా రాకపోకలు స్తంభించాయి. యూరియా కోసం ప్రతిరోజు ఎదురు చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.అదును దాటిపోతే పంటలు దెబ్బతిని దిగుబడి రాదని ఆందోళన వ్యక్తం చేశారు.సకాలంలో యూరియా అందకపోతే పంట ఎదుగుదల ఉండదని సకాలంలో యూరియా అందజేయాలని రైతులు కోరుతున్నారు.గత రెండు రోజుల నుంచి రిటైల్ ఫర్టిలైజర్ దుకాణదారులకు యూరియా కేటాయించినప్పటికీ వ్యాపారులు యూరియాను బ్లాక్ మార్కెట్లో రూ.350 నుంచి రూ.500 వరకు విక్రయిస్తున్నారని బహిరంగంగా ఆరోపించారు.కొంతమంది



రైతులకు మాత్రమే యూరియా ఇచ్చి మిగతా రైతులకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వం అనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఇలా జరుగుతుందని మరి కొంతమంది రైతులు మాట్లాడుతున్నారు. ఫర్టిలైజర్ దుకాణదారులు అధిక ధరలు తీసుకున్నప్పటికీ యూరియాకు మిగతా మందులను అంటగడుతున్నారని ఆరోపించారు.చుట్టుపక్కల మండలాల రైతులు తరలి రావడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని వారు రాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్థానిక మండల రైతులకు మాత్రమే యూరియాను ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక హాలియా పోలీసులు రైతులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు.

# యూరియా కోసం రైతులకు తీరని బాధలు

## పెన్ పహాడ్ సహకార సంఘం వద్ద భారీ క్యూ లైన్

**పెన్ పహాడ్ ,సెప్టెంబర్15(ప్రజా జ్యోతి)**

: రైతులకు యూరియా కోసం తిప్పలు తప్పడం లేదు . తెల్లవారుజాము నుండే సొసైటీ ముందు రైతులు క్యూ లైన్లో ఇంటిదగ్గర పొలాల దగ్గర పనులు సైతం వదులుకొని వచ్చిన ఫలితం దక్కడం లేదు.గత రెండు వారాలుగా యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెన్ పహాడ్ సహకార సంఘం వద్ద యూరియా కోసం రైతులు తెల్లవారుజామునుండే క్యూ లైన్ లో నిల్చున్నారు.శనివారం ఆదివారం సెలవు కావడంతో సోమవారం తప్పకుండా యూరియా వస్తుందని ఆశతో రైతులు తెల్లవారుజాము నుండి సహకార సంఘం వద్దకు చేరుకున్నారు. సాయంత్రం వరకు యూరియా బస్తాలు రాకపోవడంతో ఆవేదన చెందిన రైతులు రోడ్డుపైన రాస్తారోకో ధర్నా చేశారు. రైతులు మాట్లాడుతూ కనీస సౌకర్యాలైన త్రాగునీరు, టెంటు సౌకర్యం లేకపోవడంతో కాగితాలు చెప్పులు వరుసలో పెట్టి చెట్టు నీడన నిల్చి వలసి వస్తుందని అన్నారు. రైతులకు సహకారం సంఘం వారు అగ్రికల్చర్ ఆఫీసర్లు కనీస అవసరాలు తీర్చలేక దుకాణాల వద్ద





వాటర్ బాటిల్లు బిస్కెట్ ప్యాకెట్ల తో రోజు ప్రతిరోజు గడుపుతున్న ఒక యూరియా బస్తర్ కూడా అందకపోవటంతో రైతులు ఆవేదనకు గురయ్యారు. వరినాట్లు వేసి నెల నుండి రెండు నెలలు కావస్తున్న యూరియా అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పొలం పనులు వదులుకొని యూరియా కోసం సహకార సంఘాల వద్ద వందలాదిమంది రైతులు పడి కాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని వేడుకుంటున్నారు.ప్రతిరోజు యూరియా కోసం నానా తిప్పలు పడుతున్న వ్యవసాయ శాఖ మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందని వారు వాపోయారు. ఇట్టి విషయంపై స్పందించిన పెన్పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ రైతులకు ఏరియా లోడు రాలేదని వచ్చిన తర్వాత ఎవరికి ఇబ్బంది లేకుండా క్రమబద్ధీకరణతో యూరియా పంపిణీ చేస్తామని సర్ది చెప్పడంతో రైతులు వెనుతిరిగారు

## జర్నలిస్ట్ భాస్కర్ కుటుంబానికి 50,000 ఆర్థిక సహాయం అందించిన సాదినేని శ్రీనివాసరావు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 15,(ప్రజాజ్యోతి):**

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన టివి5 రిపోర్టర్ దండ భాస్కర్ కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు బిజెపి నియోజకవర్గ బాధ్యుడు సాదినేని శ్రీనివాసరావు. సోమవారం దండ భాస్కర్ దశదినకర్మను పట్టణంలోని ఏఆర్సి ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా అక్కడికి చేరుకున్న బిజెపి నాయకులు భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ రిపోర్టర్ గా అందరికీ సన్నిహితంగా మెలిగే భాస్కర్ అకాల మృత్యువాత పడటం విచారకరమన్నారు. భాస్కర్ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపి 50 వేల నగదును అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సజ్జల నాగిరెడ్డి, చిలుకూరి శ్యామ్, దామరచర్ల మండల అధ్యక్షుడు జానకిరామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు – సిపిఐ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న



నార్కట్ పల్లి, సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి ): సోమవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీ కి గవర్నర్ వస్తున్న సందర్భంగా ముందస్తుగా నార్కట్పల్లి పోలీసులు సిపిఐ ( ఎం ) నాయకులను కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ... ప్రజా పాలనలో ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఐ సాయుధ పోరాట వారోత్సవాల్లో సందర్భంగా నార్కట్ పల్లి నుండి షాపల్లి వరకు బైక్ ర్యాలీగా వెళ్లి అక్కడ సాయుధ పోరాట అమరవీరులు నిమ్మల గోటి అర్వపల్లి స్తూపాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ముందుగా శాఖ కార్యదర్శి కట్ట రామచంద్రం అరుణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, చెరుకు పెద్దులు మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం, తెలంగాణ రైతాంగ పోరాటం జరిగిందన్నారు. అంతటి మహోత్తరమైన పోరాటాన్ని నేడు కేంద్రంలో ఉన్న బిజెపి నాయకులు హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, కుమ్మరి శంకర్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, గాలి నరసింహ, బుల్లెద్దు సైదులు, దండు శంకరయ్య, నాగరాజు, సైదులు, మహమ్మద్, కృష్ణ, యాదిరెడ్డి పాల్గొన్నారు.

# పెన్షన్ దారులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**మునగాల సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):-**

వికలాంగుల,వృద్ధుల మరియు చేయూత పెన్షన్ దారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 4000నుండి 6000 మరియు వృద్ధుల కు మరియు చేయూత పెన్షన్ దారులకు 2000నుండి 4000ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు తెలంగాణరాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలోభాగంగా మునగాల తహసీల్దార్ కార్యాలయాన్ని, ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్, సిహెచ్.పి.ఎస్.ఆధ్వర్యంలో ముట్టడించడంజరిగింది,ఈసందర్భంగా విహెచ్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వృద్ధులు వితంతువులు వికలాంగులకు పెన్షన్లను పెంచి,కాండరాల క్షీణత గలవారికి15000 పెన్షన్ ఇవ్వాలని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీఎత్తున నిరసన ధర్నాకార్యక్రమాలు నిర్వహించి సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, చేయూత పెన్షన్ దారులు, కొత్తపల్లి గోపయ్య, పంది గోపమ్మ, లంజపల్లి లింగమ్మ, రాములమ్మ, ఎల్లమ్మ,లక్ష్మి, మల్లేశ్వరి, పుల్లమ్మ, మైసమ్మ, తిరుపమ్మ, రఘునాథం,లంజపల్లి వెంకయ్య, అక్కమ్మ, సుజాత, లంజపల్లి వెంకయ్య,కందుల వెంకటమ్మ, పాల్గొన్నారు.



# మట్టి మాఫియా బరితెగింపు









## రాజకీయ నాయకుల అండ దండలు ఉన్నాయని ధైర్యంతో మల్లేపల్లి నల్లకుంట చెరువులో సాగిస్తున్న మట్టి తవ్వకాలు.

**మల్లేపల్లి, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి)**

మల్లేపల్లి మండల కేంద్రంలో మట్టి మాఫియా బరితెగించింది.అధికార పార్టీ అండతో అక్రమార్కులు ఎలాంటి అనుమతులూ తీసుకోకుండా పట్టపగలు సమయాల్లో జోరుగా మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. ఇప్పటికే లక్షల రూపాయల విలువైన మట్టిని తవ్వేశారు. ఈ తతంగం అధికారులకు తెలిసే జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మల్లెపల్లి మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన నల్లకుంట చెరువులో ఈ దందా సాగుతోంది.అధికారులంటే భయం లేదు,ప్రజలు గమనిస్తారన్న లెక్కేలేదు,రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయన్న ధైర్యమో లేక తమను ఎవరేం చేస్తారన్న ధీమా కాబోలు మట్టి మా ఫియా ఆగడాలకు అడ్డు అదుపులేకుండా పోతుంది. మల్లేపల్లి పట్టణంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా పట్టపగలు మిట్ట మధ్యాహ్నం మల్లేపల్లి అంబేద్కర్ చౌరస్తా నుంచి ట్రాక్టర్లతో మట్టి వెళ్తున్న పట్టించుకొని అధికారులు. మట్టిని ఎక్కడికి తరలిస్తున్నారు అనుమతులు ఉన్నాయని ప్రశ్నించిన విలేకరులకు బెదిరించి ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో నేను ఇలానే చేస్తా నాకు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయని నీ ఇష్టం వచ్చినట్టు రాసుకొ అని పొంతన లేని సమాధానం చెప్పడం జరిగింది.

# విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**మునగాల సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):-**



రాష్ట్రంలో 14 లక్షల మంది పైగా ఉన్న విద్యార్థుల ఫీజు బకాయలు రూ 8158 కోట్లు వెంటనే రిలీజ్ చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమైన స్కాలర్ షిప్, ఫీజు బకాయిల స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగద న్నారు. విద్య రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఎస్సీ ఎస్టీ, బీసీల అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీరుగారుస్తుందని విమర్శించారు. అనేక స్కీములకు లక్షల కోట్ల అప్పు తెస్తున్న ప్రభు త్వం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు సు తీర్చిదిద్దే ఈ పథకం కు ఒక రూ. 60 00 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటా రని ప్రశ్నించారు పైగా ఈ పథకంకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 20నెలల కాలంలో 20 రూపా యలు కూ డావిడుదల చేయలేదని అన్నారు. ఈ పథ కం అమలుకు ఏటా నాలుగు శాఖల ద్వా రా బడ్జెట్లో 5000 కోట్ల బడ్జెట్ కేటాయించి కూడా ఒక్క రూపాయి విడుదల చేయకుం డా ల్యాప్స్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీ లకు ఈ పథకం కింద వేల కోట్లు కటాయిస్తుంది. వీటిని ఎంచేస్తున్నారని ప్రశ్నిం చారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు దఫాలుగా 1500 కోట్లు విడుదల చేశారు. కానీ మన రాష్ట్రంలో ఫీజులు, స్కాల ర్షిప్లు, విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్య త్తుతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఈ స్కీమును సక్రమంగా అమలు చేయక పోవడం వలన లక్షలాదిమంది విద్యార్థుల భవి ష్యత్తు అంధకారంలోకి నెట్టి వేయబ డుతుంది. ఈ ఫీజబకాయిలు చెల్లించ కపోవడంతో విద్యా ర్థులు అష్టకష్టాల పాల వుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యా లు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజు లు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కో ల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొంది న వారికి సర్టిఫికె ట్లు ఇవ్వడం లేదు. ఉద్యో గాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతు న్నారు. విదేశాలకు చదువుకోవ డానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వె ళ్లలేకపో తున్నారు. ఇక కాలేజీ యాజమాన్యా లు కష్టాలు కూడా చెప్ప తరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు. పడుతు న్నారు

## వికలాంగులకు నూతన ఫెన్షన్ విధానం అమలుచేయాలని తహశీల్దార్ కు వినతి



వలిగొండ : వికలాంగులకు నూతన ఫెన్షన్ అమలుచేయాలని వికలాంగుల కలుహక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దశరథకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో వికలాంగులకు ఫెన్షన్ 6 వేలు, వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, నేత, గీత, బీడీ కార్మికులకు 4 వేల నూతన ఫెన్షన్లు అందజేస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు నూతన ఫెన్షన్ అమలు చేయడం లేదని వెంటనే నూతన ఫెన్షన్ అమలు చేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దుబ్బ దానయ్య మాదిగ, పల్లెర్ల రాం చెంద్రమ్ మాదిగ, శ్రీరాములు మాదిగ, మీసాల సుధాకర్ మాదిగ, వికలాంగులు బజార్, కృష్ణమూర్తి, గోరయ్య, అంజయ్య, బన్నీ, రాఖీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫెన్షన్ విధానం అమలుచేయాలని తహశీల్దార్ కు వినతి

**మల్లెపల్లి,సెప్టెంబర్ 15, (ప్రజాజ్యోతి)**

వికలాంగులకు నూతన ఫెన్షన్ అమలుచేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నరేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భముగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో వికలాంగులకు ఫెన్షన్ 6 వేలు, వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, నేత, గీత, బీడీ కార్మికులకు 4 వేల నూతన ఫెన్షన్లు అందజేస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు నూతన ఫెన్షన్ అమలు చేయడం లేదని వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఏదుల్లా ఎల్లయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి మల్లేపల్లి మండల ఇంచార్జ్ అందుగుల శ్రీను, చింతకుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు ఓసుకుల శ్రీను మాదిగ, వస్కుల యాదయ్య ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి టౌన్



అధ్యక్షులు వసుకుల ఇద్దయ్య మాదిగ,అందుగుల జానయ్య మాదిగ, వసుకుల బాలకృష్ణ మాదిగ, ఎలిమినేటి అజయ్ మాదిగ, అందుగుల శ్రీను మాదిగ, పంది అంజయ్య మాదిగ దాసరి వెంకటయ్య యాదవ్, బొంత సత్తయ్య, మరియు వివిధ గ్రామాల వికలాంగులు, వృద్ధులు,ఒంటరి మహిళలు, దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గన్ మేన్ యూరియా లారీ పక్కదారి పట్టించారనే ఆరోపణ అవాస్తవం







## యూరియా సరఫరా లో ఎలాంటి అవకతవకలు జరగలేదు

## మంజూరు అవుతున్న యూరియా మొత్తం రైతులకే పంపిణీ చేస్తున్నాం

## మిర్యాలగూడ ఏ డి ఏ డి. సైదా నాయక్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 15,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) గన్ మెన్ నాగు నాయక్ లారీ లోడ్ యూరియాను పక్కదారి పట్టించారంటూ వస్తున్న వార్తను వ్యవసాయ శాఖ అధికారులు ఖండించారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిర్యాలగూడ ఇన్చార్జి ఏ డి ఏ డి. సైదానాయక్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా మీడియాలో వస్తున్న వార్తలలో పూర్తి నిజం లేదన్నారు. యూరియా సరఫరా జరగాలంటే ఆయా మండలాల వ్యవసాయ అధికారులు రైతుల సంఖ్య వ్యవసాయ భూముల విస్తీర్ణం మేరకు అంచనాలు సిద్ధం చేస్తారని, నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తే అవసరం మేర యూరియా సరఫరా జరుగుతుందన్నారు. ఆగస్టు 29వ తారీఖున మాడుగుల పల్లి మండలానికి లారీ లోడ్ యూరియా రాగా స్థానిక ఎన్ డి సి ఎస్ ద్వారా సుమారు 120మంది రైతులకు అధికారుల సమక్షంలోనే పంపిణీ చేయడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన ఫోటోలను మీడియాకు అందజేశారు. యూరియా అలాట్మెంట్ జరగాలంటే లైసెన్సుడ్ షాపు అయ్యి ఉండాలని, ఈపాస్ యంత్రం ద్వారానే ప్రతి బస్తాలు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. అలాంటప్పుడు ఎవరో వ్యక్తి చెప్పారని లారీ పక్కదారి పట్టిందనే అవకతవకలకు తావే లేదని తేల్చి చెప్పారు. మిర్యాలగూడ మిర్యాలగూడ డివిజన్ కు మొత్తం 18500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా, ఇప్పటివరకు 11,023 మెటెక్టానుల యూరియా సరఫరా చేసామని, ఇంకా సుమారు 7000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటుంది అన్నారు. మిర్యాలగూడ పరిధిలో యూరియా సరఫరా లో ఎలాంటి అవకతవకలు జరగటం లేదని, అధిక ధరలకు విక్రయించిన దాఖలాలు లేవని అన్నారు. ఒకవేళ ఎవరైనా అధిక ధరలకు విక్రయించినట్లు, అవుకతవకలు జరిగినట్టు తగిన ఆధారాలతో ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో మాడుగుల పల్లి ఏవో శివరాం, దామరచర్ల ఏఓ ఋష్యేంద్రమణి, వేములపల్లి ఏవో కిషన్, అడవి దేవులపల్లి ఏవో సరిత, ఏఈవోలు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి.. ఉన్నత స్థాయికి ఎదగాలి :

## - యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ ఆకాంక్ష్ యాదవ్

## - ప్రకాశం ఇనిస్ట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీ ట్రస్ట్ ఆధ్వర్యంలో యూనిఫామ్స్ పంపిణీ

**చౌటుప్పల్, సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి )**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రకాశం ఇనిస్ట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలుపు రంగు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులకు తెలుపు రంగు యూనిఫామ్స్ పంపిణి చేశారు. అనంతరం ప్రకాశం ఇనిస్ట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీ ట్రస్ట్ సభ్యులు డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రకాశం ఇనిస్ట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీ ట్రస్ట్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం





లో చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి మండల విద్యాధికారి ఎలికట్టే గురువా రావు, సీఐ మన్మథ కుమార్, రిటైర్డ్ ప్రొఫెసర్ అండ్ ట్రస్ట్ చైర్మన్ పి మోహన్ రావు, టంగుటూరి ప్రకాశం పంతులు మనుమడు ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి టంగుటూరు శ్రీరామ్, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, గట్టు ప్రియాంక, సుగుణమ్మ,బూడిద యుగేందర్ రెడ్డి, బూడిద దేవేందర్ రెడ్డి, డాక్టర్ బూడిద నరేందర్ రెడ్డి ఉపాధ్యాయులు శివ జ్యోతి దేవని ఉస్మాన్ శ్రీలత అంజయ్య నిర్మల రాణి కవిత శారద విజయలక్ష్మి విజయ విద్యార్థిని విద్యార్థులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.



# పేద ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు:చెక్క వెంకటేష్

**ఆలేరు, సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):**

పేద ప్రజల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా సోమవారం ఆలేరు మండలంలోని కొల్లూరు, మంతపురి, బహదూర్ పేట గ్రామాలలో పోరాట యోధులు కట్కూరి సుశీల దేవి, రామచంద్రారెడ్డి, గోరంతల రామచంద్రారెడ్డి, ఆకారం యాగిరెడ్డిల స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం కట్కూరి సుశీలదేవి, రామచంద్ర రెడ్డి దంపతులు చేసిన పోరాటాలు మహోన్నతమైనవని, వారి ఆశయాలతో ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తెడ్డు ఆంజనేయులు, పేరపు ఐలయ్య, దానయ్య, మైసయ్య, దారా ఉదయ, చంద్రయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## ధ్వంసం అయిన రోడ్డుకు మరమత్తులు చేపట్టాలి



వలిగొండ సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండలంలోని గోకారం నేలపట్ల రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ అన్నారు. సోమవారం ఆయన సిపిఎం నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంత రావు కు వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ గోకారంలో గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని, గోకారం నుండి ప్రతి నిత్యం హైదరాబాద్ వెళ్లడానికి,పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు వెళ్లడానికి,రెవెన్యూ డివిజన్ చౌటుప్పల్ కేంద్రానికి వెళ్లడానికి ఈ రోడ్డు ప్రధానమైంది కావడంతో ప్రయాణికులకు తీవ్ర సమస్య ఎదురవుతుందని, అన్నారు. ఈ కార్యక్ర ˜మంలో సీపీఎం నాయకులు కవిడే సురేష్, సిరిపంగి శ్రీరాములు, దేశపాక బాబు,నారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ యూనివర్సిటీ పర్యటనలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

నార్కట్ పల్లి, సెప్టెంబర్15( ప్రజా జ్యోతి):

మహాత్మా గాంధీ యూనివర్సిటీకి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటించారు. వైస్‌ఛాన్సలర్‌తో పాటు ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బి.ఎస్. మూర్తి సమక్షంలో గవర్నర్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా



పోలీసులు ఘన స్వాగతం పలికారు.తదుపరి గవర్నర్ కాన్వొకేషన్ మీటింగ్ వేదికకు చేరుకున్నారు. అనంతరం విద్యార్థులకు పిహెచ్‌డీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తు జీవితాలను సువర్ణ భవిష్యత్తుకు బాటగా మార్చుకొని, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తదితరులు హాజరయ్యారు.

### ఆనందోత్సవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 1988-89లోని 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం విద్యార్థి దశలోని గతస్మృతులను గుర్తు చేసుకొని ఒక్కొక్కరుగా చెప్పుకుంటూ ఆనందానుభూతి పొందారు. అలాగే ఆనాడు విద్యా బోధన చేసిన గురువులను స్మరించుకున్నారు. తమతో పాటు చదువుకొని అకాల మరణం చెందిన వై.ధర్మేందర్ రెడ్డి ,యు.సుదర్శన్ గౌడ్, బి .మల్లేష్ లకు మౌనం పాటించి నివాళులు అర్పించారు.



# మిర్యాలగూడలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు





మిర్యాలగూడ, సెప్టెంబర్ 15,(ప్రజాజ్యోతి):

మిర్యాలగూడ పట్టణంలో సోమవారం నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఆకస్మిక పర్యటన చేశారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తిరునగరు గంగాధర్ సతీమణి మల్లీశ్వరమ్మ మృతి చెందగా వారి ఇంటికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుమారుడు మిర్యాలగూడ మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. గంగాధర్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన టివి5 రిపోర్టర్ దండ భాస్కర్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి: నీలం పద్మ



ఆలేరు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):

మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు.అఖిల భారత మహిళా కాంగ్రెస్ 41వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఆలేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఆధ్వర్యంలో భాగంగా ఆలేరు ఏరియా హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రెడ్, ఉలెన్ దుప్పట్లు పంపిణీ చేశారు. డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సీనియర్ మహిళలను శాలువాలతో సన్మానించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నీలం పద్మ మాట్లాడుతూ రజియా సుల్తానా, రుద్రమదేవి, సరోజినీ నాయుడు, ఇందిరా గాంధీ లాంటి వీర మహిళలు దేశం కోసం పోరాడి మహిళా శక్తి చాటారు. నేటి మహిళలు వారిని స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో ముందుండాలి" అని పిలుపునిచ్చారు.1984 సెప్టెంబర్ 15న బెంగళూరులో జరిగిన జాతీయ మహాసభలో స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మహిళా కాంగ్రెస్‌ను స్థాపించారని, అప్పటి నుండి ఈ రోజును ప్రతి సంవత్సరం ఫౌండేషన్ డేగా జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తి, మహిళా సాధికారతకు కట్టుబడి ఉంది. కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలన్న లక్ష్యంతో మహిళలకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తోంది. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం కల్పిస్తూ ఇండియన్ ఆయిల్ భాగస్వామ్యంతో మహిళా శక్తి పెట్రోల్ బంకులు, మహిళా క్యాంటీన్లు, ఆర్టీసీ డ్రైవర్ ఓనర్ పథకాలు అందిస్తోంది అని వివరించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా మహిళా కాంగ్రెస్ ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ పావని, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కవిత, వనజ రెడ్డి, పరంజ్యోతి, మండల అధ్యక్షులు గాదపాక దీప, పాము అనిత లత, రేణుక, భానుమతి, పి.జ్యోతి, సరోజనమ్మ, మంజుల తదితరులున్నారు.

## వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు కార్లకు వెంటనే పెన్షన్ పెంచాలి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నార్కట్ పల్లి, సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి ): సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్, వి హెచ్ పి ఎస్, సి పి హెచ్ ఎస్ నాయకులు , ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ ఎరసాని గోపాల్ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆమె ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000, మరియు చేయూత పెన్షన్ దారులకు 4000 వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు వితంతువులు ఒంటరి మహిళలు, గీత కార్మికులు, బీడీ కార్మికులు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000 వరకు ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ మమ్మద్ అజిముల్లా షరీఫ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల పోరాట సమితి మండల అధ్యక్షులు నక్క అశోక్ ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీను విహెచ్పిఎస్ మండల ఉపాధ్యక్షులు గడ్డ ఉపేందర్, విహెచ్పిఎస్ ప్రధాన కార్యదర్శి చిక్కుల వెంకన్న, అచ్చిరెడ్డి, లింగస్వామి, సురేష్, ఐలయ్య, వితంతువు ఒంటరి మహిళలు లక్ష్మమ్మ, లింగమ్మ, మారమ్మ, దుర్గయ్య, మారయ్య, బిక్షమయ్య, పోచయ్య, కమలమ్మ, ఎమ్మార్పీఎస్ మండల గ్రామ శాఖ అధ్యక్షులు పెరికె శ్రీకాంత్, చౌడంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకుపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా ఆలోచించే "ఇంజినీర్లకు ఉజ్వల భవిష్యత్తు"

**- విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుబ్బారావు**

**విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఇంజినీర్స్ డే-వేడుకలు**

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)**



దేశ సమాజానికి, ప్రజలకు ఉపయోగపడే వినూత్న ఆలోచనలు చేసే ఇంజినీర్లకు ఉజ్వల భవిష్యత్తు ఎప్పటికీ ఉంటుందని విజ్ఞాన్స్



యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం రోజున ప్రఖ్యాత ఇంజినీరు, భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా వర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రవాణా రంగం, తయారీ రంగం, వ్యవసాయం, ఆటో మొబైల్.... ఇలా ఏ రంగం తీసుకున్నా అందులో ఇంజినీర్ల పాత్రే ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి వారికొచ్చే ఆలోచనలలో ఒక్కటైనా ఆచరణలోనికి తీసుకురాగలిగితే అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. విద్యార్థులందరూ వారి ఆలోచననలను స్టార్టప్స్‌గానో, కంపెనీలతో అసోసియేట్ అవ్వడమో చేసి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. భారతీయ ఇంజినీరింగ్ విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకుంటే ప్రపంచ దేశాలను శాసించే సదావకాశం మన ముంగిట ఉంటుందన్నారు. విద్యార్థులందరూ నిర్వహణ నైపుణ్యాలు, కమ్యూనికేషన్, టెక్నాలజీలను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ప్రపంచం ఇంత వేగంగా ముందుకెళ్తుందంటే దానికి కారణం ఇంజినీర్లేనని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమని, ఇంజినీరింగ్ విద్యార్థులంతా మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని సరికొత్త టెక్నాలజీలను ఆవిష్కరించాలన్నారు. అప్పుడే మోక్షగుండం విశ్వేశ్వరయ్య కన్న కలలు, ఆశయాలు సాకారమవుతాయన్నారు. విద్యార్థులు నిరంతరం కొత్త కోర్సులు నేర్చుకుంటూ ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల వినూత్న ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు ఆకట్టుకున్నాయి. అత్యుత్తమంగా రూపొందించిన ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కొలనుపాక విద్యార్థులు



**ఆలేరు, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

యాదాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14న జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ సెలెక్షన్ ట్రయల్స్‌లో కొలనుపాక జెడ్.పి.పి. స్కూల్ కు చెందిన విద్యార్థులు ఎల్ ధనుష్, కే మనోజ్ కుమార్, కార్తీక్, చండీశ్వర్ లు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ వేణుగోపాల్ విలేకరులకు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముష్కల్లు జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని, జిల్లాకు పేరు తేవాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ %ూ%. వేణుగోపాల్, శారీరక విద్య ఉపాధ్యాయులు పీడీ జోసెఫ్, ఉపాధ్యాయ బృందం మరియు సహవిద్యార్థులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## కృష్ణా నదిలో పడి మహిళా మృతి

**చింతలపాలెం, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**



గేదెలను మేపడానికి వెళ్లిన మహిళ ప్రమాదవశాత్తు కాలుజారి కృష్ణా నదిలో పడి మృతి చెందిన సంఘటన చింతలపాలెం మండల పరిధిలో చోటుచేసుకుంది. చింతలపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, చింతిర్యాల గ్రామానికి చెందిన బడుగుల సైదమ్మ (54) ఆదివారం ఉదయం గేదెలను మేపుటకై కృష్ణా నదికి ఆనుకుని ఉన్న తన భూమికి వెళ్లింది. సాయంత్రం గేదెలు నదిలోకి దిగడంతో వాటిని తోలుకురావడానికి ప్రయత్నించింది. ఈ క్రమంలో కాలుజారి నీటిలో పడిపోయి ఈత రాకపోవడంతో గల్లంతైంది. కుటుంబ సభ్యులు, బంధువులు గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం ఉదయం మృతదేహం లభ్యమైంది. మృతురాలి కుమారుడు బడుగుల గోపి రాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతలపాలెం ఎస్‌హెచ్ఓ బి. వెంకయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుల కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ సహాయం

ఆలేరు సెప్టెంబరు 15 (ప్రజాజ్యోతి):ఆలేరు పదవ వార్డ్ అంబేద్కర్ కాలనీకి చెందిన మహదేవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం ఏ ఎజాజ్ సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం వారి కుటుంబ సభ్యులను కలుసుకున్న ఆయన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చనిపోయిన ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్, నాయకులుఎగ్గిడి శ్రీశైలం, మోర్తల మోహన్ రెడ్డి, బాల్దె రాములు, సుక్క రామస్వామి, సుక్క సుధాకర్, సుక్క పరశురామ్, కరుణాకర్, జెట్ట సిద్దులు, బండ శ్రీనివాస్, దడిగే అనిల్, పేరబోయిన కృష్ణ, జూకంటి సంపత్, వెళ్ళ నవీన్, జల్లి నాగరాజు, మహ్మద్ జలీల్, మహ్మద్ జావిద్, మొరిగాడి సాయి, గడ్డమీది సాయి, రేగు ఉపేందర్, ఎమ్మే సాయిలు పాల్గొన్నారు. 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాసుల భాస్కర్, గడ్డమీది సాయినాథ్, మొరిగాడి సాయిరాం ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరై బీర్ల ఫౌండేషన్ చేసిన సహాయాన్ని అభినందించారు.



# టీబి రహిత, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నల్గొండ సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లాను టీబి రహిత, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం అయన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం, నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదీత్య భవన్లో జిల్లా అధికారులు,



ప్రముఖ వ్యక్తులతో లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముందుగా రాష్ట్ర గవర్నర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ...... నల్గొండ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని, జిల్లాలో వైటిపిఎస్, నీటిపారుదల, వైద్య ఆరోగ్య, విద్య, జల్ జీవన్, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం, సమగ్ర శిక్ష అభియాన్, భవిత కేంద్రాలు గ్రామ సడక్ యోజన, టి బి ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, గృహ నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్లు, ఆబ జన జాతీయ యోజన, ఆది కర్మయోగి అభియాన్, తదితర పథకాలపై లెక్కలతో సహా వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ జిల్లాలో శాంతి భద్రతల పై వివరాలను తెలియజేశారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు లయన్ డిస్టిక్ గవర్నర్ మదన్ మోహన్, ఇండియన్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, వైద్యులు జయప్రకాశ్ రెడ్డి, సామాజిక కార్యకర్త సురేష్ గుప్తా, కవి సగర్ల సత్తయ్య, దుశ్చర్ల సత్యనారాయణ, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కృష్ణ కాంత్ నాయక్,

రైతు రాంరెడ్డి,పదవతరగతి జిల్లా టాపర్ విద్యార్థిని అమూల్య, హెచ్ఐవి పై పనిచేస్తున్న సంఘసంస్కర్త మేరీ తదితరులు వారు చేస్తున్న రంగాలకు సంబంధించిన వివరాలను రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. జిల్లా అధికారులతో ముఖాముఖి సందర్భంగా జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాసులు జిల్లాలో టీబీ వ్యాధి నివారణకు తీసుకుంటున్న చర్యలు, చికిత్స, తదితర అంశాలను వివరించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ క్షయ వ్యాధిని జిల్లాలో సమూలంగా నిర్మూలించేందుకు ఉన్న అడ్డంకులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో టీబీ పట్ల అవగాహన కల్పించాలని, క్షయ వ్యాధి నివారణకు సొసైటీలో అందరినీ భాగస్వామ్యం చేయాలని అన్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో కవులు, కళాకారులు, రచయితలు వివిధ రంగాలలోని ప్రముఖులను టీబి ముక్త్ భారత్ లో భాగస్వాములను చేసి వారితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి టీబిని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి సూచించారు. టి బి నివారణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టీబి ముక్త్ భారత్ కార్యక్రమానికి భారత ప్రధాని సైతం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, గ్రామాలలో సర్పంచ్ లను చురుకుగా పాల్గొనే విధంగా చూడాలని, కవులు, కళాకారులు, రచయితల ద్వారా సాంఘిక నాటకాలు, నాటికలు, పద్యాలు, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాలని, టీబికి వ్యతిరేకంగా అందర్నీ భాగస్వాములు చేయాలని సూచించారు. అలాగే నల్గొండ జిల్లాలో గాంజా ఎక్కువ మొత్తంలో ఉందని తెలుసుకొని గాంజా నిర్మూలనలో సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ రెండు అంశాలపై తో పాటు, మహిళా సాధికారతకు కృషి చేయాలని, ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. కళాకారులు, కవులు, పర్యావరణవేత్తలు సైతం టీబీ ముక్తుభారత్ లో పనిచేయాలని కోరారు. విశ్వవిద్యాలయ వీసీలు మొదలుకొని కింది స్థాయి వరకు అందరూ భాగస్వాములు అయితే టీబి, మాదకద్రవ్యాలను పూర్తిగా నివారించవచ్చని, అప్పుడు నల్గొండ జిల్లాను టీబి, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్ద వచ్చనిఅన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయలకు సన్మానం



**గరిడేపల్లి,సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):**

నాటికి నేటికి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని ఎంఈఓ ఛత్రు నాయక్ అన్నారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సోమవారం సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు గరిడేపల్లి జెడ్పిహెచ్ఎస్ ఇంగ్లీష్ జి.సత్యనారాయణ,పొనుగోడు జెడ్పిహెచ్ఎస్ ఫిజిక్స్ ఎం.ప్రభాకర్,తెలుగు ఎం.కోటేశ్వరరావు వెంకట్రాంపురం ఎంపీపీఎస్ పి.వీరస్వామి,గానుగబండ ఎంపీపీఎస్ హెచ్ఎం కె.బాల సైది రెడ్డి,గారకుంటతండ ఎస్జీటి బి. నాగేశ్వరావు,సర్వారం ఎంపీయుపి ఎస్ బి.సైదులు,ఎం.గోవింద్, ఎర్రకుంట ఎంపీపీఎస్ డి.రమేష్, కీతవారిగూడెం ఎంపీయుపిఎస్ బి.రమేష్,తాళ్ళ మల్కాపురం కె.శంకర్ రావు,కల్మల్ చెరువు ఎంపీపీఎస్ టి.రేణుక,వెల్లి దండ జి.నాగయ్య లను,ఉత్తమ సిఆర్పిగా ఆర్.రామకృష్ణ,మండల ఉత్తమ పాఠశాలలుగా గరిడేపల్లి జడ్పిహెచ్ఎస్,సర్వారం,కాచవారిగూడెం ఎంపీయుపి ఎస్ పాఠశాలలు,మండల ఉత్తమ ఎఫ్ ఆర్ఎస్ అటెండెన్స్ పాఠశాలగా ఎంపీపీఎస్ కొండాయిగూడెం, జడ్పిహెచ్ఎస్ కల్మలచెరువు ఉత్తమ పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ (పిటిఐ)గా జి.ఎల్లయ్య,మండల ఉత్తమ వంట వంటవారుగా ఎంపీయుపిఎస్ సర్వారం జి.మంగమ్మ,రాయినిగూడెం కె.నాగమణి,ఎంపీపీఎస్ అబ్బిరెడ్డి గూడెం,ఆర్.శోభ,ఉత్తమ సర్వీస్ వర్కర్ తాళ్ల మల్కాపురం కె.ఉష లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, సిఆర్పి రామకృష్ణ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన 11మందికి ఘన సన్మానం

పాలక వీడు, సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో సోమవారం రోజున,2025 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ బోధన చేసి నందుకు ఉపాధ్యాయులను మండలంలో 11 మంది ఉపాధ్యాయులను రైతు వేదిక గుడుగుంట్లపాలెంనందు జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి కాటయ్య ఇంజమూరి అధ్యక్షత వహించారు. మండల అభివృద్ధి అధికారి లక్ష్మీ, పాలకవీడు తహసీల్దార్ పోలే కమలాకర్, జానపహాడ్ కాంప్లెక్స్



ప్రధాన ఉపాధ్యాయులు కొండ లింగయ్య,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొత్తలపాలెం ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి పాల్గొని సన్మాన గ్రహీతలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అని తహసీల్దార్ కామలాకర్, తన గురువువను గుర్తు చేసుకొన్నారు.మండల అభివృద్ధి అధికారి లక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత ప్రాధాన్యత గలదని సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఉత్తమ సేవలుఅందించినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం రూపొందుతుందని వక్తలు పేర్కొనగా రాధాకృష్ణన్ జన్మదినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించడం సంతోషకరమైన విషయంగా మండలంలో ఉత్తమసేవలు అందించినందుకు ఉపాధ్యాయులను సత్కరించారు.
ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు,ధర్మరాజు, బాలకృష్ణ,సాంబయ్యతదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుకు స్వల్పంగా తగ్గిన వరద ప్రవాహం



**సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మూసివేసిన అధికారులు**

**జలవిద్యుత్ కుడి ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల**

**ప్రాజెక్టు నీటిమట్టం 587.70 అడుగులకు చేరుకుంది**

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడంతో బుధవారము ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను అధికారులు మూసివేశారు,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 58,597, క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,సాగర్ ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్,కుడి,ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగుతున్నాయి.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుకాగా ప్రస్తుత నీటిమట్టం 587.70 అడుగులకు చేరుకుంది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.9222,టీఎంసీల నీటి నిల్వ ఉంది,కుడి కాల్వ ద్వారా 9,500,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 4,949,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 33,170, క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 2400,క్యూసెక్కులు వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు, నీటి విడుదలవుతుంది,ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల 50,319,క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవు తుంది.

# పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం :ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.



**నడిగూడెం,సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి:**

రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 5 లక్షల రూపాయలతో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో రేషన్ కార్డు లేని ప్రతి నిరుపేదకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు.ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరే విధంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. అనంతరం నమూనా ఇందిరమ్మ ఇంటి ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, జిల్లా హౌసింగ్ పీడీ సిద్దార్థ, డిఈ ఎండి జబ్బార్, తహశీల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి,గృహ నిర్మాణ శాఖ ఏఈలు జై మూర్తి, లలిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలను వెంటనే అమలు చేయాలి



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)**

గత ఎన్నికల్లో కాంగ్రెస్ వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత, బీడీ కార్మికులు మరియు నూతన పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వి.హెచ్.పి.ఎస్ మండల ఇంచార్జి మల్యాల మధు డిమాండ్ చేశారు. సోమవారం రోజున ఎమ్మార్పీఎస్వ్యవస్థపాకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భూధన్ పోచంపల్లి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ముందు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత, బీడీ కార్మికులు మరియు నూతన పెన్షన్ దారులు ధర్నా నిర్వహించి తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి సందెల శ్రీనివాస్ మాదిగ, వి.హెచ్.పి.ఎస్ ఇంచార్జి మల్యాల మధు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బస్వయ్య, మండల అధ్యక్షులు ఏర్పుల శివయ్య మండల ఇంచార్జి సందెల శ్రీనివాస్ మాదిగ, మాజీ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్ రావు మాదిగ, శాపాక బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోతులారం యాదగిరి మాదిగ, మీసాల నర్సింహా మాదిగ, ముతాపురం రాములు మాదిగ, బొచ్చు అనిల్ కుమార్ మాదిగ, గౌడ సంఘం మండల నాయకులు కాసుల సత్యనారాయణ గౌడ్, కొడిసేలా వెంకటేష్ మాదిగ, రాములు, పాల్గొన్నారు.

# నాగారం తహశీల్దారుకి రైతుల వినతి పత్రం

నాగారం సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి.
జాజిరెడ్డిగూడెం మండలం సాండ్ టాక్స్ పాలసీ ఇసుక ట్రాక్టర్లను నాగారం మండలం పేరబోయిన గూడెం సాండ్ టాక్స్ ఇసుక రీచ్ కు రావటం నిలిపివేయాలని నాగారం మండల తహశీల్దార్ హరి కిషోర్ శర్మ కి పేరబోయినగూడెం గ్రామ రైతులు నాగారం మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామ రైతులు మాట్లాడుతూ జాజిరెడ్డిగూడెం మండలం నుంచి నాగారం మండలం పేర బోయిన గూడెం గ్రామానికి ఇసుక ట్రాక్టర్ల రాకపోకలు రోజురోజుకు విపరీతంగా పెరగడంతో రోడ్లు మొత్తం ఇసుక ట్రాక్టర్లతో నిండిపోవడం, మరోవైపు పశువులు మేతకు వెళ్లే మార్గం లేక బలవంతంగా పక్క పొలాల్లోకి దూరి బర్లు గొర్రెలు వరి పంటలపై పడి పంటలను తినేస్తున్నాయని దుఃఖంతో తమ బాధను వెలిబుచ్చారు. రైతులం చెమటోడ్చి సాగుచేసిన పంట ఒక్కసారిగా మూగ జీవాల మేత తాకిడికి నాశనం కావడంతో మా దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు నాశనం కావడంతో మా ఆర్థిక స్థితిని దెబ్బతీస్తోందని ఇంతకాలం కష్టపడి సాగు చేసిన వరి కోత ముంగిట ఇలా చెడిపోవడం భరించలేని బాధ అని తెలిపారు. ఇక పంటలు నష్టపోతే రైతులం అప్పుల కుప్పలు కూరుకు పోయే పరిస్థితి వస్తుందని మూగజీవాల భవితవ్యం కూడా ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు మండలాలకు ఒకే గ్రామ ఇసుక రీచ్ కు పర్మిషన్ ఇవ్వడం వలన ఇక ప్రజలు మూగజీవాలు వెళ్లే రహదారి మూసుకుపోయిందని తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులు ఏ మండలం ఇసుక రీచ్ కి, ఆ మండల ఇసుక రీచ్ కే పర్మిషన్ ఇవ్వాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తిగుళ్ళ ప్రశాంత్,పేరబోయిన నాగరాజు, గండమళ్ళ లక్ష్మయ్య, వెలుగు రమేష్,చింతల యాకమల్లు,ఉప్పల రాంమూర్తి, పాల్గొన్నారు.



# ఘనంగా కొలను వెంకటేష్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు



**చిట్యాల సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తన నివాసంలో వెంకటేష్ గౌడ్ ని సన్మానించి కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు స్వామి,మారగోని శివ శంకర్,అంతటి కిరణ్,శివ,సింధె అంజనెయులు,అంతటి వెంకటేష్,కందుల కిరణ్, రాంబాబు కొలను శీను, కత్తుల శ్రీను, మేడి ఉపేందర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ పెంపుకు తహసిల్దార్ కు వినతి పత్రం....

**మోతె సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**



పెన్షన్ పెంచుతామని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు పెన్షన్ సమస్య తీర్చకపోవటం బాధాకరమని పింఛన్ దారులు అన్నారు.సోమవారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్,ఎమెస్పీ,బివి హెచ్పిఎస్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా మోతె మండల తహసీల్దార్ కార్యాలయన్ని ముట్టడి చేశారు.అనంతరం తహసీల్దార్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మార్పంగు రామంజి మాట్లాడుతూ.... వారు కాంగ్రెస్ ప్రభుత్వం 2023 సార్వత్రిక ఎన్నికల మ్యానిఫెస్టో లో చెప్పిన విధంగా వికలాంగుల 6000 రూ. వృదులు,వితంతువులకు 4000 రూపాయలు పెన్షన్ పెంచుతాం అని చెప్పి పెన్షన్ పెంచి మాట నిలబెట్టుకోవాలని, డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు బొలికొండ వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, బైరుపంగు విజయ్ కుమార్, ఎంఎస్పి మండల అధ్యక్షుడు బుర్ర సునీల్, ఎమ్మార్పీఎస్ మోతె మండల ప్రధాన కార్యదర్శి గురిజాల వెంకన్న, ఉపాధ్యక్షుడు దైద శ్రావణ్ , అధికార ప్రతినిధి యాతాకుల ప్రభాకర్, ఎంఎస్పి ప్రధాన కార్యదర్శి గుల్ల ఎల్లయ్య,మండల పింఛన్ దారులు పాల్గొన్నారు.

# అన్నసత్రం ఉపాధ్యక్షుడిగా భారత పురుషోత్తం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)**



ప్రముఖ శ్రీశైలం పుణ్యక్షేత్రంలోని అఖిల భారత పద్మశాలి సత్రానికి ఉపాధ్యక్షుడిగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రనికి చెందిన భారత పురుషోత్తం ఎన్నికయ్యారు. ఈయన గతంలో మాజీ మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్గా, మాజీ పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అఖిలభారత పద్మశాలీల అన్న సత్రాల మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్, శ్రీశైల అన్నసత్ర అధ్యక్షుడు కర్నాటి శ్రీధర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# లైంగిక వేధింపుల కేసులో నిందితునికి శిక్ష

**నిందితునికి 21 సంవత్సరాల కారాగర శిక్ష, 30 వేల జరిమానా**

**సంచలన తీర్పు వెల్లడించిన ఫోక్సో న్యాయస్థానం**

**నిందితునికి శిక్షతో గ్రామస్తుల హర్షం**

**చిట్యాల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



మైనర్ బాలిక లైంగిక వేధింపుల కేసులో 21 ఏళ్ల కారాగార శిక్ష విధిస్తూ నల్లగొండ పోక్సో న్యాయస్థానం ఇన్చార్జి జడ్జి రోజా రమణి సంచలన తీర్పును వెల్లడించారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన దోమల రాములు మూడవ తరగతి చదువుతున్న 8 ఏళ్ల మైనర్ బాలిక ఇంట్లోకి పిబ్రవరి 1వ తేది 2018 న తాగిన మైకంలో అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి సదరు మైనర్ బాలిక టీవి చూస్తుండగా బెదిరించి, లైంగిక దాడి చేశాడని, ఈ ఘటనపై బాధితురాలి తండ్రి చిట్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విచారణ జరిపించిన పోలీస్ లు చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిభ్రవరి 11, 2018న పోక్సో యాక్ట్ 2012 క్రింద కేసు నమోదు చేశారు. ఎనిమిది ఏండ్ల సుదీర్ఘ విచారణ అనంతరం పోక్సో న్యాయస్థానం ఈనెల 15న తీర్పు వెల్లడించడం జరిగింది. ఈ కేసులో నిందితునికి 21 సంవత్సరాల కారాగార శిక్ష,30వేల రూపాయల జరిమానా విదించారు. బాధితురాలికి పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ప్రకటించింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ వాదనలు వినిపించారు ఈ కేసులో ఐ వోలుగా కె భాస్కర్ రెడ్డి, డి సైదులు బాబు, కె. పాండు రంగారెడ్డి,భరోసా లీగల్ ఆఫీసర్ మామిడి కల్పన కీలకంగా వ్యవహరించారు. ఈ తీర్పు లైంగిక వేధింపులకు పాల్పడే వారికి గుణపాఠంగా మారిందని ప్రజలు పేర్కొన్నారు.

# నేటి ప్రజావాణికి 41 ఫిర్యాదులు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**



సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి): సోమవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు తో కలసి ప్రజల వద్ద నుండి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షిస్తూ జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్న శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి అధికారి తమ శాఖ సిబ్బందితో రేపు,ఎల్లుండి స్టాప్ మీటింగ్ పెట్టాలని,క్షేత్రస్థాయి సిబ్బందికి ఫీల్డ్ మీటింగ్ లేదా వెబ్ ఎక్స్ మీటింగ్ పెట్టి సిబ్బందికి సూచనలు జారీ చేయాలని,ఎలాంటి పెండింగ్ పనులు లేకుండ పూర్తి చేయాలని అన్నారు.కాగా ఈ సోమవారం భూములకు సంబంధించి 10 ఫిర్యాదులు,ఎంపీడీవోలకు 9,వైద్య ఆరోగ్య శాఖ కి 2,డి పి ఓ కి 2,ఇతర అధికారులకు 18 ఫిర్యాదులు,మొత్తం 41 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని,జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు,డిపి ఓ యాదగిరి,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి,డి సీ ఓ పద్మ, డి ఈ ఓ అశోక్,డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్,సంక్షేమ అధికారులు దయానంద రాణి,శంకర్ నాయక్,కలెక్టరేట్ పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి,సూపర్టీడెంట్లు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్ పనులను పునఃప్రారంభించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):యాదాద్రి-భువనగిరి జిల్లా ఆలేరు మండలం కందిగడ్డ తండా గ్రామంలో గత కొన్నే ఏళ్లుగా భూ సమస్యల కారణంగా నిలిచిపోయిన కెనాల్ పనులు సోమవారం మళ్లీ మొదలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వయంగా పర్యవేక్షించి, భూ సమస్యకు పరిష్కారం చూపి, కెనాల్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కెనాల్ పూర్తి అయితే అశ్వరావుపేట రిజర్వాయర్ నుండి వచ్చే నీరు మందనపల్లి, సాయి గూడెం, కందిగడ్డ తండా, టంగుటూరు, శారాజిపేట, కొల్లూరు గ్రామాల చెరువులు నిండుతాయని, ఈ నీరు బిక్కేరు వాగులో సాయి గూడెం చెక్డాం వద్ద కలసి, దాదాపు వేల హెక్టార్ల వ్యవసాయ భూములకు సాగునీరు అందుతాయని అన్నారు. అశ్వరావుపేట మరియు నవాబ్ పేట రిజర్వాయర్ల నుండి వచ్చే సాగునీటి కాలువలు ఆలేరు నియోజకవర్గంలో గతంలో ఆగిపోయిన ప్రాజెక్టు పనులు కూడా ఇప్పటికే తిరిగి ప్రారంభమయ్యాయి. మందనపల్లి చెరువు నిండడం వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులు పంటల సాగు సౌకర్యం పొందగలరని, రైతుల కష్టాలు తీరుతాయని అన్నారు. రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యంమని, ఈ కెనాల్ పనులు పూర్తయిన వెంటనే ఈ ప్రాంతం ఎప్పటికీ నీటి కొరత ఉండదని, పంటలు సమృద్ధిగా పండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, మాజీ ఎంపీపీ గంధమల అశోక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్, పార్టీ మండల అధ్యక్షుడు కొండ్రోజు వెంకటరాజు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎమ్మార్వో ఆంజనేయులు, గ్రామ కార్యదర్శులు మరియు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాని పుట్టినరోజు సందర్భంగా పక్షం రోజుల సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

చిట్యాల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి): భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బిజెపి పార్టీ ఆదేశానుసారం పక్షం రోజులు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఉపాధ్యక్షులు మైలా నరసింహ అన్నారు. చిట్యాల పట్టణంలో వ్యవసాయ మార్కెట్లో నిర్వహించిన సేవా పక్షం పట్టణ కార్యశాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలి ప్రతిభగల దివ్యాంగులకు సత్కారాలు ప్రతి బూత్ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా ప్రతి బూత్ లో జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలని అన్నారు. అలాగే అక్టోబర్ 2 గాంధీ జయంతి, లాల్ బహుదూర్ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. పట్టణాధ్యక్షుడు గుండాల నరేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల మీద నిరంతర పోరాటం చేస్తూ పట్టణ కేంద్రంలో సేవా కార్యక్రమాలు చేస్తూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులో పోటీ చేసి గెలిచే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహా శ్రీనివాస్, సీనియర్ నాయకులు కన్నబోయిన మహాలింగం, బొడిగ అశోక్,కునూరు సంజయ్ దాస్, పల్లె వెంకన్న,కందాటి చంద్రారెడ్డి, శ్రీను, ఈడుదుల మల్లేష్, కన్నెబోయిన మురళి, దామరోజు నాగరాజు,వైరాల రాహుల్, బెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీలను నెరవేర్చాలి

**గుండాల సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**



గుండాల మండల కేంద్రంలో తహాసిల్దార్ కార్యాలయం ముందు వికలాంగుల,చేయూత పెన్షన్దారులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చాలని ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్,వికలాంగుల హక్కుల పోరాట సమితి పిలుపుమేరకు తాహాసిల్దార్ కార్యాలయం ముందు వికలాంగులు,చేయూత పెన్షన్ దారులు ధర్నా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చాలని డిప్యూటీ తాహాసిల్దారు నీలిమకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోపాల్ దాస్ యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచినప్పటికీ వికలాంగులకు,పెన్షన్ దారులకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలను ఇప్పటికే నెరవేర్చలేదని 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని గత ప్రభుత్వంలో మాదిరిగానే నేటి ఈ ప్రభుత్వం కూడా వికలాంగుల పట్ల పెన్షన్ దారుల పట్ల వివక్ష కొనసాగిస్తుందని ఇప్పటికైనా హామీలను నెరవేర్చి చేయూత పెన్షన్ దారులకు 4000 రూపాయలు,వికలాంగులకు 6000 రూపాయలను తక్షణమే పెంచి ఇవ్వాలని ప్రతినెల 5వ తారీఖు లోపల పెన్షన్ అందించినట్లయితే ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉంటామని లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగారం రమేష్,కచ్చిగల్లా మధు,బొంత ఎల్లయ్య వివిధ గ్రామాల పెన్షన్దారులు వికలాంగులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన "కలెక్టర్ హనుమంతరావు"

**భువనగిరి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజున బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్ని ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయనీ, ఎన్ని ఇండ్లు లెంటల్ లెవల్ లో ఉన్నాహీ అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్, స్లాబ్ లెవల్ వరకు పనులు పూర్తి అయిన 24 గంటల్లో హౌసింగ్ ఏ.ఈ లు ఫోటో క్యాప్చర్ పూర్తి చేయాలని అన్నారు. కొన్ని చోట్ల ఫోటో క్యాప్చర్ లెట్ చేయడం జరుగుతుంది అలా జరగకూడదు అని అన్నారు.గ్రామంలో ఈరోజు స్లాబ్ వేసిన ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఎన్ని రోజుకు అయితుంది ఇంటి పనులు ప్రారంభించి అని లబ్ధిదారుడిని అడిగారు. మేస్త్రీ కి ఎంత ఇస్తున్నావ్ , ఇటుక ఎంత కి కొనుగోలు చేసావ్ అని ఆరా తీశారు. ఇప్పటివరకు బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ బిల్లులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ వరకు వచ్చి న వాటిని ఫోటో తీసి అప్లోడ్ చేస్తారని వారం రోజుల్లో బిల్లులు వస్తాయని లబ్ధిదారులకి తెలిపారు. మిగిలిన పనులు కూడా వేగంగా పూర్తి చేసుకోవాలి అని లబ్ధిదారుడితో అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏలేటి సోమిరెడ్డి చిత్రపటానికి తోటి ఆపరేటర్ల శ్రద్ధాంజలి

నాగారం సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి.

గత రెండు నెలలుగా జీతంరాక ఆర్థిక రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న తుంగతుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సోమిరెడ్డి చిత్రపటానికి నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం తోటి కంప్యూటర్ ఆపరేటర్లు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి కంప్యూటర్ ఆపరేటర్ ఏలేటి సోమిరెడ్డికి గత రెండు నెలలుగా జీతం రాకపోవడంతో ఆర్థిక సమస్యలు తలెత్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న తోటి కంప్యూటర్ ఆపరేటర్ దుర్మరణం చెందడం తోటి సహచరులుగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. మా సహచరుడు కేవలం జీతం రాకపోవడం వల్లే ఇంతటి ఘోర నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఇది చాలా బాధాకరమని తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

### నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు గా సుక్క నర్సింహా, వడ్డెపల్లి శంకర్ ఎన్నిక

**చిట్యాల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):**





ఇండ్ల నిర్మాణంలో వాడే ముడి సరుకుల ధరలు భారీగా పెరగడంతో మధ్య తరగతి ప్రజలు, చిన్న స్థాయి బిల్డర్ లు నిర్మాణ పనులు మానేయటంతో, భవన నిర్మాణ కార్మికులు పనులు కోల్పోయారని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో సోమవారం నాడు జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు రూ, 9000/- పెన్షన్ ఇవ్వడంతో పాటు, పనిముట్ల కొనుగోలు కి ఆర్థిక సహకారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లైములను తక్షణమే ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం చిట్యాల మండల భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ను ఎన్నుకున్నారు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు గా సుక్క నర్సింహా, వడ్డెపల్లి శంకర్, ఉపాధ్యక్షులు లుగా దోర్నాల సంజీవ, చిర్రబోయిన గట్టయ్య,సహాయ కార్యదర్శిలుగా పలిగొండ పరమేష్, బాతరాజు గోపాల్, కోశాధికారిగా మాదరబోయిన వెంకన్న లతోపాటు మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు బండ నర్సింహా, జె. సత్య నారాయణ, ఉప్పలపల్లి లింగస్వామి, ఎరసాని రాములు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



చిట్యాల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ఏర్పుల అంజమ్మ సంతాప సభలో పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారగోని యాదయ్య, చీమల వీరేశం, టెకుల అంజిరెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి,కాటం సత్తయ్య, అంతటి శోభా వెంకటేష్, మెడబోయిన సత్తయ్య,మల్లేష్ అంశాల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, ఉంగరాల పటేల్, మారగొని అశోక్, ఏర్పుల రామలింగయ్య, తాటికొండ రాజు,గోలి సురేష్, గోలి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్**

సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు స్వచ్ఛతా హి సేవ-2025 పోస్టర్ ను ఆవిష్కరి ంచడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతతో పల్లెలు మేరవాలని పకడ్బందీగా ఈ కార్యక్రమం జరగాలని,స్వచ్ఛోత్సవ్ థీమ్తో ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో జరపాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.ఈ 15 రోజులు గ్రామాలు,మున్సిపాలిటీలో నిర్వహించాల్సి ఉంటుందని,అందులో ముఖ్యంగా చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం,అన్ని ప్రభుత్వ,ప్రయివేటు కార్యాలయాలు ,విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలను శుభ్రపరచడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, సఫాయి మిత్ర సూరక్షా శిబిర్ కార్యక్రమం, శ్రమదాన కార్యక్రమాలు, వేస్ట్ నుండి ఆర్ట్ క్రియేట్ చేయడం,ఫుడ్ స్ట్రీట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలు అన్ని శాఖలు భాగస్వామ్యంతో చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీలలో యువత,ఎస్ హెచ్ జి లు,గ్రామ పెద్దలు,ఎన్ జి ఓ లు భాగస్వామ్యం తో చేపట్టి సంబంధిత పంచాయతీ కార్యదర్శులుచే కార్యక్రమంలో ప్రారంభానికి ముందు మరియు ఆ తరువాత ఫోటోలను తీసి మండల కంప్యూటరు ఆపరేటర్స్ ద్వారా జి ఓ ఐ వారి స్వచ్ఛత హై సేవ-2025 పోర్టల్ నందు నమోదు చేయవలెనని ,మండల స్థాయిలో ఎంపీడీవోలు,ఎంపీ వో లు లుపర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, డి ఆర్ డి ఎ పి డి వి. వి.అప్పారావు,డీపీవో యాదగిరి,డి ఏం హెచ్ ఓ చంద్రశేఖర్,సంక్షేమ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**భువనగిరి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

స్వచ్ఛతా-హీ-సేవ 2025 లో భాగంగా నిర్వహించే స్వచ్ఛోత్సవాలని ప్రతి ఒక్కరూ విజయవంతం చేసి యాదాద్రి భువనగిరి జిల్లాను ముందంజలో ఉంచాలనిజిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను కోరారు. కేంద్ర త్రాగునీరు-పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు స్వచ్ఛోత్సవ్ అనే నినాదంతో స్వచ్ఛతా హీ సేవ 2025 పక్షోత్సవాలని నిర్వహించడం జరుగుతుంది. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ హనుమంతరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలలో శ్రమదానాలు, పిచ్చిమొక్కలు, గడ్డి మొక్కలు తొలగింపు, తడి పొడి చెత్త నిర్వహణపై ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు, వాడి పడేసిన వస్తువుల్ని కళాత్మకంగా తయారు చేసి పునర్వినియోగంలోకి తీసుకువచ్చే వస్తువుల్ని విద్యార్థులు, మహిళా సంఘం సభ్యులు, పంచాయతీ కార్యదర్శుల చేత తయారు చేయించడం, పారిశుద్ధ్య కార్మికులకి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, రక్షణ కిట్లని పంపిణీ చేయడం, స్వచ్ఛతా ర్యాలీ, స్వచ్ఛతా రన్, స్వచ్ఛతా మానవహారం, స్వచ్ఛతా ప్రతిజ్ఞ, స్వచ్ఛత పై వ్యాసరచన, కవితలు, వక్తృత్వ పోటీలు నిర్వహించడం, చెత్త పేరుకుపోయిన సమస్యాత్మక స్థలాలు గుర్తించి శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుం న్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌ సింగ్ పిడి విజయ సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

